# 'రామచరిత మానస్'ను తులసీదాస్ ఏ భాషలో రాశారు?

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

1. 'శారదా సదన్' అనే వితంతు శరణాలయాన్ని స్థాపించింది ఎవరు?
ఎ) పండిత రమాబాయి
బి) సావిత్రిబాయి పూలే
సి) కందుకూరి వీరేశలింగం పంతులు
డి) డి.కె. కార్వే

2. ఫ్రెంచ్ జాకోబియన్ సభ్యుడైన భారతీయ పాలకుడు ఎవరు?
ఎ) చాందా సాహెబ్ బి) ముజఫర్ జంగ్
సి) టిప్పు సుల్తాన్ డి) హైదరాలి

3. 'భారతదేశ ఖర్చుతో భారతీయ సైన్యమే భారతదేశాన్ని ఆంగ్లేయుల బానిసత్వంలో కొనసాగిస్తోంది' అని పేర్కొన్నది ఎవరు?
ఎ) లెనిన్ బి) కార్ల్ మార్క్స్
సి) స్టాలిన్ డి) వి.డి. సావర్కర్

4. గుప్తుల యుగంలో విశేష ప్రగతి సాధించిన శాస్త్రం ఏది?
ఎ) వైద్య శాస్త్రం బి) రసాయన శాస్త్రం
సి) జ్యోతిష శాస్త్రం డి) ఖగోళ శాస్త్రం

5. భారతదేశ చరిత్రను తెలుపుతున్న 'మహావంశ', 'దీపవంశ' అనే బౌద్ధ గ్రంథాలు ఏ దేశానికి చెందినవి?
ఎ) నేపాల్ బి) థాయిలాండ్
సి) శ్రీలంక డి) టిబెట్

6. 'బ్రిటిష్ అధికారానికి లోబడే స్వయంపాలన ఇవ్వాలి' అనే డిమాండ్‌తో ప్రారంభమైన ఉద్యమం ఏది?
ఎ) హోమ్‌రూల్ ఉద్యమం
బి) వందేమాతర ఉద్యమం
సి) బార్డోలీ సత్యాగ్రహం
డి) సహాయ నిరాకరణోద్యమం

7. కింద పేర్కొన్నవారిలో భారతదేశ చరిత్రలో తొలిసారిగా మగధ సామ్రాజ్యంపై ఆధిపత్యం సాధించిన దక్షిణ భారతదేశ పాలకుడు ఎవరు?
ఎ) గౌతమీపుత్ర శాతకర్ణి
బి) మొదటి పులోమావి
సి) ఖారవేలుడు
డి) శ్రీకృష్ణదేవరాయలు

8. చోళుల రాజ లాంఛనంపై ఉండే జంతువు?
ఎ) సింహం బి) ఏనుగు
సి) ఖడ్గమృగం డి) పులి

9. భారతదేశ చరిత్రలోనే ప్రజలతో ఎన్నికైన ఏకైక రాజు ఎవరు?
ఎ) గోపాలుడు బి) విజయసేన
సి) అమరసింహ డి) అధిరాజేంద్ర

10. ముస్లిం చరిత్రకారులు 'రాయ్‌పితూరా'గా పేర్కొన్న రసపుత్రవీరుడు ఎవరు?
ఎ) గండ బి) విద్యాధర
సి) పృథ్వీరాజ్ చౌహాన్
డి) గోవింద చంద్ర

11. శ్రీలంకను పూర్తిగా ఆక్రమించిన భారతీయ పాలకుడు ఎవరు?
ఎ) రాజేంద్ర చోళ బి) రాజరాజు
సి) కుళోత్తుంగ చోళ డి) వీర రాజేంద్ర

12. 'రోబా–ఇ–దక్కన్' (దక్కన్ గుంటనక్క)గా ఎవరిని పేర్కొంటారు?
ఎ) ఫతే ఉల్లాఖాన్ బి) అలీ బరీద్
సి) మాలిక్ అంబర్
డి) మాలిక్ అహమ్మద్

13. భారతదేశంలో తొలిసారిగా అఫ్గాన్ సామ్రాజ్యాన్ని లోడీలు స్థాపించగా.. రెండోసారి అఫ్గాన్ సామ్రాజ్యాన్ని స్థాపించింది ఎవరు?
ఎ) ఫరూఖ్ సియర్ బి) షాజీ భోంస్లే
సి) షేర్షా సూరి డి) జుల్ఫికర్ ఖాన్

14. భారతదేశంలో హత్యకు గురైన ఏకైక గవర్నర్ జనరల్ ఎవరు?
ఎ) లార్డ్ మేయో బి) లార్డ్ డల్హౌసీ
సి) లార్డ్ డఫ్రిన్ డి) లార్డ్ కానింగ్

15. గవర్నర్‌గా నియమితుడైన తొలి భారతీయుడు ఎవరు?
ఎ) ఎస్.పి. సిన్హా
బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) ఆనంద మోహన్ బోస్
డి) సయ్యద్ అహమ్మద్ ఖాన్

16. సన్యాసి దుస్తులతో ఉన్న అశోకుడి విగ్రహాన్ని దర్శించినట్లు పేర్కొన్న విదేశీ యాత్రికుడు ఎవరు?
ఎ) మార్కోపోలో బి) ఇత్సింగ్
సి) హ్యూయాన్‌త్సాంగ్
డి) అల్ మసూది

17. వంశపారంపర్య హక్కులతో గుప్తుల కాలంలో శాశ్వతంగా దానం చేసిన భూమిని ఏవిధంగా వ్యవహరించారు?
ఎ) అక్షయ ధర్మ బి) అగ్రహార
సి) నివిధర్మ
డి) భూమిచ్ఛిద్రన్యాయ

18. గుప్తుల యుగంలో రాజులకు భూములపై సర్వాధికారాలు లేవని తెలుపుతున్న శాసనం ఏది?
ఎ) మెహ్రౌలీ శాసనం
బి) పహాల్‌పూర్ శాసనం
సి) అలహాబాద్ శాసనం
డి) భితారి శాసనం

19. ఏసియాటిక్ సొసైటీ స్థాపకుడు విలియం జోన్స్ ఆంగ్లంలోకి అనువదించిన ప్రముఖ గ్రంథం ఏది?
ఎ) కాదంబరి బి) ఆముక్త మాల్యద
సి) అర్థశాస్త్రం
డి) అభిజ్ఞాన శాకుంతలం

20. హర్షుడి సోదరి రాజశ్రీకి బౌద్ధమత దీక్ష ఇచ్చిన గురువు ఎవరు?
ఎ) ఉపగుప్త బి) దివాకరమిత్ర
సి) నిగ్రంథ డి) సింహనాద

21. 'మితాక్షర' పేరుతో మనుధర్మ శాస్త్రానికి వ్యాఖ్యానం రచించింది ఎవరు?
ఎ) మండన మిశ్ర బి) కుమారిల భట్టు
సి) విజ్ఞానేశ్వర డి) శంకరాచార్య

22. నగరాలు, వాటి నిర్మాతలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| 1) నాగులాపురం | i) సికిందర్ లోడి |
| 2) అహ్మదాబాద్ | ii) ఫిరోజ్ షా తుగ్లక్ |
| 3) రాజమహేంద్ర వరం | iii) అమ్మరాజు |
| 4) హిస్సార్ | iv) కర్ణ |
| 5) ఆగ్రా | v) శ్రీకృష్ణదేవరాయ |

ఎ) 1-v, 2-iv, 3-i, 4-ii, 5-iii
బి) 1-i, 2-ii, 3-iii, 4-iv, 5-v
సి) 1-iii, 2-ii, 3-i, 4-iv, 5-v
డి) 1-v, 2-iv, 3-iii, 4-ii, 5-i

23. ఘోరీ మహమ్మద్‌ను ఓడించిన మొదటి భారతీయ పాలకుడు ఎవరు?
ఎ) పృథ్వీరాజ్ చౌహాన్
బి) రెండో భీమ సి) మొదటి భీమ
డి) చంద్రదేవుడు

24. మంగోళులు 'చంఘిజ్ ఖాన్' నాయకత్వంలో దండయాత్ర చేసిన సమయంలో భారతీయ పాలకుడు ఎవరు?
ఎ) ఇల్ టుట్ మిష్ బి) బాల్బన్
సి) నాజీరుద్దీన్ షా డి) మహమ్మద్ షా

25. తులసీదాస్ 'రామచరిత మానస్'ను ఏ భాషలో రాశారు?
ఎ) మరాఠీ బి) గుజరాతీ
సి) హిందీ డి) ఉర్దూ

26. 'ఆగ్రా అంధకవి'గా ఎవరిని పేర్కొంటారు?
ఎ) ఏకనాథ బి) నామదేవ్
సి) జ్ఞానదేవ్ డి) సూర్‌దాస్

27. అక్బర్ చక్రవర్తి ఆరాధించిన ప్రముఖ సూఫీ సన్యాసి ఎవరు?
ఎ) షేక్ సలీం చిస్తీ
బి) నిజాముద్దీన్ ఔలియా
సి) బాబా ఫరీద్ డి) హమీముద్దీన్

28. ప్రముఖ ఆచార్యులు, వారి సిద్ధాంతాలను సరైన క్రమంలో జతపరచండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| 1) రామానుజాచార్య | i) విశిష్టాద్వైత |
| 2) శంకరాచార్య | ii) అద్వైత |
| 3) నింబార్కాచార్య | iii) ద్వైతాద్వైత |
| 4) మధ్వాచార్య | iv) ద్వైత |
| 5) వల్లభాచార్య | v) శుద్ధాద్వైత |

ఎ) 1-v, 2-iv, 3-iii, 4-ii, 5-i
బి) 1-i, 2-ii, 3-iii, 4-iv, 5-v
సి) 1-ii, 2-iii, 3-i, 4-v, 5-iv
డి) 1-iv, 2-v, 3-iii, 4-i, 5-ii

29. సూఫీ శాఖలకు సంబంధించి కింది వాటిలో సరైన వ్యాఖ్య ఏది?
ఎ) ఇస్లామిక్ చట్టాలను అనుసరించేవారిని 'బ–షారా'గా పేర్కొంటారు
బి) ఇస్లామిక్ చట్టాలను అనుసరించనివారిని 'బే–షారా'గా పేర్కొంటారు
సి) ఎ, బి డి) పైవేవీ కావు

30. మంగలివారికి వృత్తి పన్ను నుంచి మినహాయింపు ఇచ్చిన విజయనగర పాలకుడు ఎవరు?
ఎ) సదాశివరాయలు బి) అచ్యుతరాయలు
సి) శ్రీకృష్ణదేవరాయలు
డి) బుక్కరాయలు

31. మధ్యయుగ రాజవంశాలు, వారి రాజధానులను జతపరచండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| 1) ప్రతీహారులు | i) అజ్మీర్ |
| 2) రాష్ట్రకూటులు | ii) ఖజరహో |
| 3) పరామారులు | iii) ధార |
| 4) చందేలులు | iv) మాన్యఖేటం |
| 5) చౌహానులు | v) కనోజ్ |

ఎ) 1-i, 2-ii, 3-iii, 4-iv, 5-v
బి) 1-v, 2-iv, 3-iii, 4-ii, 5-i
సి) 1-ii, 2-iii, 3-i, 4-v, 5-iv
డి) 1-iv, 2-v, 3-ii, 4-iii, 5-i

32. మొగల్ సైన్యాన్ని 'నాదిర్షా' ఏ యుద్ధంలో ఓడించాడు?
ఎ) కర్నాల్ యుద్ధం
బి) చందేవార్ యుద్ధం
సి) సర్‌హింద్ యుద్ధం
డి) ధర్మాత్ యుద్ధం

33. షేర్షా జీవిత చరిత్రను రచించింది ఎవరు?
ఎ) అబ్బాస్ ఖాన్ షేర్వాణి
బి) అబుల్ ఫజల్
సి) ఖాన్ రహీం డి) బరౌనీ

34. అక్బర్ స్థాపించిన నూతన మతం 'దిన్–ఇ–ఇలాహి'లో చేరిన ఏకైక హిందువు ఎవరు?
ఎ) తోడర్‌మల్ బి) బీర్బల్
సి) రామ్‌తనూపాండే
డి) మాన్‌సింగ్

35. 'రాల్ఫ్ ప్లిచ్' అనే ఆంగ్లేయుడు ఏ మొగల్ చక్రవర్తి కాలంలో భారతదేశాన్ని సందర్శించాడు?
ఎ) షాజహాన్ బి) జహంగీర్
సి) ఔరంగజేబ్ డి) అక్బర్

36. మొగలుల కాలంలో 'షారుఖ్' అంటే ఏమిటి?
ఎ) పన్ను బి) మంత్రి
సి) వెండి నాణెం డి) రాజ్యం

37. జహంగీర్ పాలనను నూర్జహాన్ ప్రభావితం చేసినట్లుగానే లాల్ కున్వర్ ఏ మొగల్ పాలకుడిని ప్రభావితం చేసింది?
ఎ) జహందర్ షా బి) మహమ్మద్ షా
సి) రెండో షా ఆలం డి) రెండో అక్బర్

38. 'కాండాన్ని నరికేస్తే కొమ్మలు వాటంతట అవే పడిపోతాయి' అని పేర్కొన్న మరాఠా వీరుడు ఎవరు?
ఎ) నానా ఫడ్నవీస్
బి) బాలాజీ విశ్వనాథ్
సి) మొదటి బాజీరావు డి) శివాజీ

39. రాజపుత్రుల గురించి విశేష పరిశోధనలు చేసిన చరిత్రకారుడు ఎవరు?
ఎ) రొమెల్లా థాపర్
బి) కల్నల్ టాడ్
సి) ఆర్.సి. మజుందార్
డి) పైన పేర్కొన్నవారందరూ

40. జ్ఞానపీఠ్ అవార్డుతో ప్రదానం చేస్తున్న సరస్వతీ ప్రతిమ కింద పేర్కొన్న ఏ పాలకుడికి సంబంధించింది?
ఎ) పరామార భోజరాజు
బి) ముంజరాజు
సి) మిహిరభోజుడు డి) ఉపేంద్ర

41. రాజస్థాన్‌లోని ప్రముఖ జైన దేవాలయాలైన 'దిల్వారా' ఆలయాలను నిర్మించిన రాజవంశం ఏది?
ఎ) ఛందేలులు బి) చౌహాన్‌లు
సి) సోలంకీలు డి) తోమారులు

42. సికింద్రాలో అక్బర్ సమాధిని దోచుకున్న తెగ ఏది?
ఎ) జాట్ బి) సత్నామి
సి) పిండారి డి) సంతాల్

43. ఢిల్లీ సుల్తానత్‌లో పర్షియా సంప్రదాయాలను ప్రవేశపెట్టింది ఎవరు?
ఎ) ఆల్తమస్ బి) బాల్బన్
సి) రజియా సుల్తానా
డి) కుతుబుద్దీన్ ఐబక్

44. ఖలీఫాతో ఉన్న అన్ని సంబంధాలను తెంచి, ఢిల్లీ సుల్తానత్‌ను స్వతంత్రంగా పాలించి 'ఖలీఫా–అల్–వసీగ్–బిల్లా' బిరుదు ధరించింది ఎవరు?
ఎ) అల్లా ఉద్దీన్ ఖిల్జీ బి) బాల్బన్
సి) ముబారక్ షా
డి) మహమ్మద్ బిన్ తుగ్లక్

45. ఏ సామ్రాజ్య ప్రభావంతో ముస్లిం నిర్మాణాల్లో ఆర్చి, డోమ్ పద్ధతులు ప్రవేశించాయి?
ఎ) ససానియన్ బి) మరాఠా
సి) బైజాంటియన్ డి) పర్షియా

46. ఫిరోజ్ షా తుగ్లక్ పర్షియా భాషలోకి అనువదించిన భారత శాస్త్రీయ సంగీత గ్రంథం ఏది?
ఎ) రాగ దర్పణం బి) సామవేదం
సి) సంగీత చింతామణి
డి) సంగీత రత్నామణి

47. భగవంతుడితో సాన్నిహిత్యం కోసం 'సమా' అనే గీతాలు ఆలపించిన ముస్లిం శాఖ ఏది?
ఎ) షియా బి) సున్నీ
సి) అహ్మదీయ డి) సూఫీ

48. కింద పేర్కొన్నవారిలో గాంధీజీని గురువుగా ప్రకటించుకున్న ప్రముఖ వ్యక్తి ఎవరు?
ఎ) నెల్సన్ మండేలా
బి) మార్టిన్ లూథర్‌కింగ్
సి) బెంజిమన్ డిజ్రాలి
డి) చర్చిల్

49. ప్రముఖ కమిషన్లు, వాటికి సంబంధించిన అంశాలను జతపరచండి.

జాబితా – I
1) హంటర్ కమిషన్
2) అచిసన్ కమిషన్
3) ఫ్రేజర్ కమిషన్
4) రాబర్ట్‌సన్ కమిషన్
5) ర్యాలీ కమిషన్

జాబితా – II
i) క్షామ నివారణ
ii) సివిల్ సర్వీసెస్ విభజన
iii) పోలీస్ సంస్కరణలు
iv) ప్రజా పనుల శాఖ నుంచి రైల్వే శాఖను వేరుచేయడం
v) విద్యా సంస్కరణలు

ఎ) 1-i, 2-ii, 3-iii, 4-iv, 5-v
బి) 1-v, 2-iv, 3-iii, 4-ii, 5-i
సి) 1-iv, 2-v, 3-iii, 4-ii, 5-i
డి) 1-iii, 2-v, 3-iv, 4-ii, 5-i

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) ఎ | 2) సి | 3) బి | 4) డి | 5) సి |
| 6) ఎ | 7) బి | 8) డి | 9) ఎ | 10) సి |
| 11) ఎ | 12) బి | 13) సి | 14) ఎ | 15) ఎ |
| 16) బి | 17) సి | 18) బి | 19) డి | 20) బి |
| 21) సి | 22) డి | 23) బి | 24) ఎ | 25) సి |
| 26) డి | 27) ఎ | 28) బి | 29) సి | 30) ఎ |
| 31) బి | 32) ఎ | 33) ఎ | 34) బి | 35) డి |
| 36) సి | 37) ఎ | 38) సి | 39) బి | 40) ఎ |
| 41) సి | 42) ఎ | 43) బి | 44) సి | 45) సి |
| 46) ఎ | 47) డి | 48) బి | 49) ఎ | |

